

# ఇది కథ కాదు!

"ఇది కథ గాదు! కటిక నిజం! నిజ సంఘటనకు దిద్దిన మెరుగుల 'కథ!' కన్న కడుపు తీపికంటే ఆకలి ఎక్కువదని, తల్లి పిల్ల మధ్య ఉండాల్సిన అనుబంధాల కూడాదుర్భర దారిద్ర్యం జయిస్తుందన్నది—యిలాటి తల్లికూతుళ్ళు కోట్ల సంఖ్యలో ఉన్న మనదేశంలో—యిలాటి కథలు నిరూపిస్తాయి. పాతికేళ్ళలో మనం సాధించిన ప్రగతి యిది."

డి. కామేశ్వరి

ఎండాకాలం. ఎండ నిప్పులు చెరుగుతూంది. పన్నెండు గంటల సమయం! బయటికి రావడానికే భయం వేసే వేడి!

కర్టెన్లు అన్నీలాగి గదిలోకి ఎండపొడ రాకుండా చేసుకుని, ఫేను వేసుకుని నోరెండుకు పోతున్నప్పుడల్లా ఫ్రిజ్‌లో నీళ్ళు త్రాగుతూ, వేడికి అవసోపాలు పడుతూ పుస్తకం చదవాలని తాపత్రయ పడుతున్నాను. ఆ వేడికి, ఉక్కకి కనీసం పుస్తకంకూడా చదవలేక పోతున్నాను.


ఉన్నట్టుండి బయట పెద్ద గోల. ఏడ్పు అమ్మోయ్, బాబోయ్ అంటూ గోలగోల, పెద్ద కేకలు. ఏడ్పు...చప్పున తలుపు తీసి బయటికి వెళ్ళాను.

మా యింటి ముందు అప్పటికే ఓ గుంపు తయారైంది. పదేళ్ళ పిల్ల పెద్దగా

గోడు గోడున ఏడుస్తూంది. ఓ ఆడమనిషి ఆ పిల్లని చింత బరికతో బాదుతూంది. జుట్టు పట్టుకు గుంజి గుంజి కొత్తి కుదేస్తూంది. కాలితో తన్నేస్తూంది ఆ పిల్ల చేతిలో వున్న కట్టెల మోపున లాక్కోవాలని ప్రయత్నిస్తూంది. నోటికి రాని బండబూతులు తిడ్తోంది. అన్ని దెబ్బలు తింటున్నా ఆ పిల్ల ఆ కట్టెల మోపును వదలడం లేదు: 'నే తెస్తానే అమ్మోయ్, కొట్టకే అమ్మోవా నీయనేబాబో.' అంటూ దెబ్బలకి చేతులు అడ్డం పెట్టకుంటావుంటే ఆ సందులో ఆడది కట్టెలమోపు లాక్కోవాలని ప్రయత్నించేంతలో ఆ పిల్ల మళ్ళీ మీదపడి ఆ మోపు లాక్కుంటోంది. 'వదలయే, వంజకానా. వదులుతావ లేదా, నీ చేతులిరగ విన్నియాల సంపేస్తా నంజ కూతురా. వదును ముందు, వంటో ఓపిక లేదు. నీ అంత ఎత్తు మోపా ఎత్తుకొస్తావే నంజ, వదల్తావా లేదా అంటూ మళ్ళీ బాదింది. మళ్ళీ ఆ పిల్ల ఏడుపు. ఆ పిల్ల కట్టెల మోపు వదలదు.

చూస్తూంటే నాకేం అర్థం కాలేదు. ఆ పిల్ల ఎవరు, ఆడ మనిషి ఎవరు? యిద్దరికీ ఏమిటి సంబంధం? ఆ పిల్ల తనంత బరువున్న కట్టెలమోపు, మోయలేని బరువున్నా అది మోసుకొస్తానని ఎందుకు ఏడుస్తూంది? ఆ కట్టెలమోపు ఈయనని ఆడది ఎందుకు కొడ్తోంది? ఆ కట్టెల మోపు ఎవరిది? వాళ్లిద్దరూ ఏమవుతారు? ఏమీ అర్థం కాక గుమ్మం దిగి గేటు దగ్గిరకు నడిచాను. అప్పటికే మా కాలనీలో ఆడవాళ్ళందరూ ఆ గోలకి తలుపులు తెరుచుకుని బయటికి వచ్చి వాలాగే చోద్యం చూస్తూ నిలబడ్డారు కాపేపు. ఆ పిల్లని అలా బాదుతూంటే చూడలేక అందరూ ముందుకు వచ్చారు సంగతి ఏమిటో తెలుసుకుందామని. ఆ గోలకి అవలందరూ ఆ వీధిలో ఏ దొంగతనమో జరిగింది కాబోలు దొంగని పట్టుకుని కొడ్తున్నారు కాబోలనుకుని ఆరాటంగా అంతా తలుపులు తీసుకు వచ్చారు. కాని జరుగుతున్నది వేరు.

"ఏయ్ అమ్మీ...ఆ పిల్లని ఎందుకలా




చావకొడ్తున్నావు. చస్తుందనుకుంటున్నావా బ్రతుకుతుం దనుకుంటున్నావా?'' అంటూ కేకవేసాను. "అసలు నీ వెవరు అది నీకేం అవుతుంది, దాన్నెందుకు అలా కొడ్తున్నావు'' అంటూ మా పక్కింటావిడ ముందుకు వెళ్ళి అడిగింది. అందరూ గుమ్మం దిగి రోడ్డుమీదికి వచ్చారు.

నిప్పులు చెరిగే ఆ ఎండలో కాళ్ళకి చెప్పులయినా లేకుండా కాళ్ళు బొబ్బలు ఎక్కేంత ఆ వేడిలో ఆ పిల్ల నల్ల శరీరం కూడా ఎండకో, ఏడుపుకో, దెబ్బలకో ఎర్రబడి పోయింది. ఏడ్చి ఏడ్చి వగరుస్తూ ఆయాస పడిపోతూంది, వళ్ళంతా చెమటలు కారిపోతున్నాయి. అట్టలుకట్టిన జుట్టంతా పీకడంతో చీకేసిన తాటిపండులా వుంది. ఆడమనిషి చెమటలు కారుతూంది. కొట్టి కొట్టి అలసిపోయి కాబోలు వగరుస్తూంది. మేం అందరం గుమిగూడడం చూసి కొట్టడం ఆపింది. ఆ పిల్ల ఆ మండుటెండలో నడిరోడ్డుమీద ఆ కఱ్ఱల మోపుని కౌగలించుకుని దాని మీద వాలిపోయి బెక్కుతూంది ఏడవడానికి ఇంక ఓపిక లేనట్టు 'ఊ...ఊ...అమ్మో, బాబోయి అంటూంది సన్నగా.

"ఏయ్ నీవు మనిషివేనా అంత చిన్న పిల్లని పట్టుకుని అలా కొడ్తావా, దానికి నీవేం అవుతావు?'' అంటూ గుర్రెర్రచేసి అడిగాను ఆ పిల్ల స్థితికి జాలిపడి.

"నా కూతురే అమ్మగారూ. మొండి నంజ సూతండి యిన్ని దెబ్బలు తిన్నా మాట యినదు...మోపు వగ్గదు. ఎంట రాయే ఎత్తుకుని అంటే ఎత్తుకోనేదు, ఏటి సేయ మంటారు సెప్పండి కొట్టక'' అంది అందరి వంకా చూస్తూ. నా తప్పేం లేద న్నట్టు చూసింది.

దాని మాటలకి అర్థం బోధపడ లేదు నాకు. స్వంత కూతురే అంటుంది, తల్లీ కూతురే కనక ఆ పిల్ల తను మోయలేని బరువు తల్లి ఎత్తుకొస్తానంటే హాయిగా బరువు వదుల్చుకోవచ్చుగదా! మరి ఆ పిల్ల ఆ మోపు ఎందుకు వదలదు! మోయలేకపోయినా తనే మోసుకొస్తాననే పట్టుదల ఏమిటో వింతగా అన్పించింది.

రోజూ మా వీధమ్మటే యిలాంటి కఱ్ఱల మోపులు ఎత్తుకుని చాల మంది వెళ్ళడం రోజూ చూస్తూనే వుంటాను పెద్దపెద్ద ఎండుకొమ్మలు నరికి అవన్నీ ఓ మోపుకట్టి రెండు రూపాయలకి అమ్ముతారు. పెద్దవాళ్ళ వెనక ఏడెనిమిదేళ్ళ పిల్లల దగ్గిరనించికూడా వాళ్ళెత్తుకోగలిగిన బరువు మోపు ఎత్తుకుని వెడుతూంటారు అమ్మడానికి. ఆ చుట్టుప్రక్కల రెండు మూడు మైళ్ళదూరాన వున్న కొండలలో చిన్న చిన్న అడవులలో యీ కంపలు కొట్టి వూళ్ళోకి తీసుకొచ్చి అమ్ము

తూంటారు. ఉదయానే అడవికి పోం కట్టెలుకొట్టి ఊళ్లోకి తెచ్చి, అమ్మి ఆ తెచ కున్న డబ్బుతో బియ్యం ఉప్పు పప కొనుక్కొని సాయంత్రం అయేసరి యిల్లు చేరతారు అలాంటి వాళ్లు. అలాం వాళ్ళల్లో ఈ తల్లీపిల్లా ఒకరు!

"అదేమిటి ఎందుకీయవంటుంది, అ మోయలేకపోతే దాని మోపు నీకీయడా కేం''? నే అడగదల్చిన ప్రశ్న ఎదురింటి విడ అడిగింది.

"అదేనమ్మా... దాని మొండితన సూడండి. నే ఎత్తుకెల్లి అమ్ముకొస్తా యియ్యే అంటే ఇనదు, ఆదే తే లంటది, బుర్రమీద ఎత్తుకునేసరికి నడలే కూలబడద్ది...నన్నెల్లనీయదు. అది న లేదు...ఎంత పొద్దిపోతంది, బేగి క అమ్ముకుని ఎల్లాలంటే యీగుంట నచ్చిం మాట ఇనదు...'' తల్లి ఫిర్యాదు చేసిం

"ఓలమ్మో...నే నీయనే అమ్మో. పొద్దుటేలనించి కట్టెలు కొట్టినాను, అమ్ముకుంటానే... ఇంతదూరం మో కొచ్చి నీ కిస్తానేంటేవ్..,మోపు నా నె నెట్టే...ఈ పారి నడుస్తానే అమ్మోవ్'' అంటూ ఆ పిల్ల ఏడుస్తూ లే నిల్చుంది....'' నీ జిమ్మడ....ముదనష్ట ముంత...ఈ తూరి నడిచి రాకపోతే కత్తెట్టి నీ పీక తెగగొ్త' అంటూ త కట్టెలు కొట్టే కత్తితీసి కూతురు పీక మీదకి వెళ్ళింది.

"ఓలమ్మో, కొట్టకే. మోపెత్తే.. అంటూ ఏడుపు లంకించుకుంది ఆపి.

"ఎత్తుకోవే నంజా, ఎత్తుకో. ఈ త వగ్గేపావంటే సంపేస్తా'' అంటూ ఆ త కూతురు కట్టెల మోపు ఎత్తి దాని బు మీద పెట్టి 'నడు నంజా నడు' అం తన మోపు ఎత్తుకుంది. ఆ పిల్ల క మోపు బుర్రమీద పెట్టగానే ఆ బరు కి కూలిపోయింది. బుర్రమీద మోపు ని పుకోలేక క్రింద పడబోయి నిలదొక్క కుంది. బుర్రమీదనించి జారిపోతు మోపు జారకుండా నిలుపుకోలేక అల నే నాలుగడుగులు వేసి మరి నడవ క

మోపుతోపాటు క్రింద కూలిపోయింది. 'ఓలమ్మో, నే ఎత్తుకోలేనే... అంటూ భయం భయంగా తల్లివంక చూస్తూ ఏడుపు లంకించుకుంది—

తల్లి తన మోపు ధభాలున క్రింద పారేసి మళ్ళీ ఓ కర్రపుల్ల విరిచి వీరా వేశంతో ఆ పిల్లదగ్గిరకి వెళ్ళి బాదడం మొదలుపెట్టింది. 'ఏటే ఎదవ నంజా, ఇదేటి తమాసా అనుకున్నావేటి...గుడి సేటి నంజా సావు ఇక్కడే...నా ఎనకల మల్లా బయలు దేరావంటే సూడు...ఆ కర్రలట్టుకుని సావు... పీడాపోతది. ఆ కర్రలతోటే నీకు నిప్పెడతా' అంటూ బాదుతూ, జుట్టుపట్టుకు ఎత్తికుదేసింది. అందరం వెళ్ళి అడ్డుపడేసరికి ఆగింది. చేతిలో పుల్ల విసిరేసి తనమోపు ఎత్తు కుని న డ వ డ ం మొదలుపెట్టింది... 'ఓలమ్మో .... ఎల్లిపోవద్దే .... నన్నొగ్గి పోవద్దే... 'ఆ పిల్ల ఏడుస్తూ తల్లికాళ్ళకి అడ్డంపడింది. తల్లి కాళ్ళతో తన్నింది కూతుర్ని.

ఇంతసేపు చూస్తున్నా వాళ్ళిద్దరి భాగోతం అంతుపట్టలేదు నాకు. "ఏమ్ పిల్లా నీకు బుద్ధుందాలేదా? ఆ మోపు నీవు మోయలేని దానివి మీ అమ్మ ఎత్తుకొస్తా నంటే యీయవేం, నీవు మోయలేవు మీ అమ్మకీయవు. దానికోసం చచ్చేట్లు దెబ్బలు తింటూకూడా వదలవేం, హాయిగా మీ అమ్మ ఎత్తుకొస్తానంటే నీకేం బాధ' కసి రాను. ఇందాకటినించి ఆ పిల్లమీద జాలి దాని మొండితనం చూడగానే కోపంగా మారింది. చూసే వాళ్ళకి ముందు అలా కొట్టడం తల్లి తప్పులా కనిపించినా ఇప్పుడు కూతురి మొండితనం విసుగు కల్గి స్తూంది. అసలా కర్రలు వదలక పోవ డంలో ఆ పిల్ల ఉద్దేశం ఏమిటో అర్థం కావడంలేదు. ఆ కర్రల మోపు తన ప్రాణంలా విడవకుండా పట్టుకోవడం, ఎంత బరువున్నా తనే మోసుకొస్తాననడం ఏదో వింతగా కన్పించింది.

"నాసీయ నండమ్మగోరూ...ఆ మోపు నాది...పొద్దుటే లంతా కర్రలు కొట్టాను. యీ కడకి లాక్కొచ్చినాను. నా నమ్ము కుంటే నాకు రెండు రూపాయలొస్తాయి... నాను మోపు ఒగ్గను...'' ఏడుస్తూనే అంది ఆ పిల్ల!

"మీ అమ్మ ఎత్తుకెళ్ళి అమ్ము తుందిగా. మీ అమ్మే గదా. దాని కీయ డానికేం...'' మా ప్రక్కింటావిడ ఆశ్చ ర్యంగా అడిగింది.

"నాను డబ్బులు యీయక పోతే మా అమ్మకూడెట్టదు .... కర్రలమ్మితే రూపా యిస్తే ఆ డబ్బు లట్టిగెడితేనే కూడెట్ట తది...''ఆ పిల్ల ఏడుస్తూనే అంది.

"ఏటే నంజా...నీకు కూడెట్టకుండానే గాలికి పెరిగావుటే ఇన్నాల్లు...నీకు కూడు పెట్టకుండా మాడ్చి సంపుతున్నానని సెపు తున్నావా...'' అంటూ మీద మీదకివచ్చి కూతురి జుట్టు పట్టుకుంది... "పూటకి మూకుడు సెల్లిస్తావు నీ అబ్బ ఎవడే నీకు పెడ్తున్నాడు...''

"ఊరికే ఎడ్తున్నావేటి. నాను డబ్బు లట్టుకొస్తే పెడతావు, నేకపోతే ఇన్ని గంజి నీళ్ళు పోస్తావు నా మొహాన... ఇప్పుడీ కర్రలట్టుకెళ్ళి నీ వమ్ముకుంటావు. నాను డబ్బులు యీయనేదని నా కిన్ని గంజినీళ్లు పోసి నీవు కూడు మెక్కు తావు''....తల్లిని కొరకొర చూస్తూ ఆ పిల్ల ఆవేశంగా అంది.


"నీ జిమ్మడ....'' అని కూతుర్ని మెటికలు విరిచి తిట్టి "సూస్తోరమ్మగోరూ, గుంటనంజ మాటలు, కూతురికి తిండెట్ట కుండా తల్లి మాడ్చి సంపేస్తదా....'' నలుగురినీ చూస్తూ అంది తల్లి.

"ఎప్పుడెట్టావు నాకు? డబ్బులీయక పోతే సావు ముండా అంటూ మూకుట్లో యిన్ని గంజినీళ్లు పోస్తావు. డబ్బు లిచ్చిన నాడు కూడెడతావు...విన్న డబ్బులీయలేదని కూడెట్టావా?'' నిలేసింది కూతురు....

అందరం విచిత్రంగా ఆ తల్లీ కూతు ళ్ళని చూస్తూ, వాళ్ళ వాదనని వింతగా వింటున్నారు. అప్పటికి వాళ్లిద్దరి గొడవ అర్థం అయింది నాకు. కూతురు రోజూ సంపాదిస్తే తప్ప తల్లి తిండి పెట్టదన్న మాట! తను కర్రలమ్మి డబ్బిస్తేగాని తల్లి

తిండి పెట్టదన్న భయంతో కర్ర ఎత్తుకో
డానికి ఓపిక లేకపోయినా ఆ క లు తనే
పట్టుకెళ్ళి అమ్ముకోవాలని ఆరా డ్తుంది
ఆ పిల్ల. అందులో నిన్ననుక తిండి
లేదు కనక, యీ పూటన్నా డబ యిచ్చి
తిండి తినాలని ఆ పిల్ల ఆశ: ఆశతో
చచ్చే దెబ్బలు తింటుంది: ఆ , ఆకలి
మహిమ అనుకున్నాను. తల్లిని
చూస్తుంటే ఏవగింపు కలిగింది: ట్టుమని
పదేళ్ళ లేని పిల్ల తన తిండికి తన డబ్బులు
సంపాదిస్తేనే తిండి పెడ్తాననే త కఠి
నంగా ఏ తల్లైనా వుంటుందా .. ఇంత
కర్కోటకపుదా అనిపించింది. అందరి
మొహాలలోనూ అదే భావం ంగిచూసి
ఆ తల్లిని ఏవగింపుగా చూశారు ందరూ.
మా మొహాలు చూస్తూ మా భావ గ్రహిం
చినదానిలా ఆ తల్లి...

"ఏటి సెయ్యనండమ్మగారు , నలు
గురు పిల్లలు, అంతా సంటివాళ్ళు యిదే
కాస్త చేతికందొచ్చింది. నలుగు పిల్లల్ని
కన్నాక మొగసచ్చినోడు నన్నొ మరొక
త్తిని తెచ్చుకున్నాడు. ఈ పిల్ల నాపాల
పడ్డారు. నలుగురు గుంటెదవల్ని ఏటిపెట్టి
పోషించను. కాయకష్టం సేసుక ఏరోజు
డబ్బు ఆరోజు తెచ్చుకుంటే త నోటి
కాడకి కూడు రాదు. నా నొక్కా న్ని నలు
గురు సంటిపిల్లల్ని ఎలా సాక : ఇది
చేతికందొచ్చింది కాస్త దీన్ని యింకా
కూకోపెట్టి తిండెట్టడానికి నేను మీలా
వున్నదాన్నా తల్లీ. దీని తరువా కుండా
మండా కడిగి యింత ఉడకేసి స పిల్లల్ని
సూసుకుంటుంది యింటికాడ. న నాతో
పుల్లలు ఏరుకు రావడానికి తీసి డతాను.
ఇదో రూపాయిడబ్బులు తెస్తే నానో
రెండురూపాయిలు తెచ్చి అం ఇయి
కలిపి అందరం యిన్ని గంజినీ త్రాగు
తున్నాం .... యీ గుంట సచ్చి తిని
కూకుంటావంటే నే నేడినించి దీనికి
ఎడతాను: ముండ పుల్ల లేరే అం ఏ సెట్టు
సాటునో కూకుని ఆటలాడుకొ పూలు
ఏరుకుంటూ వాలిగు పుల్లలు కొస్తేది.
ఓ మోపట్టుగెళ్ళి అమ్ముకుంటే రూపాయి
డబ్బులొస్తాయి కొద్దే అంటే నాలుగు
పుల్లలు కొడితే నాను ఏటిసేస్తా సెప్పం
డమ్మగారూ, నేనేడనించి తెచ్చి గుం




టెదవల్ని మేపను: దొంగ సంజకి ఇదే
మందని రూపాయట్టకురాని నాడు కూడె
ట్టను పో అని గంజినీళ్ళు పోసేసరికి
నంజ నొంగి వచ్చింది. ఇప్పుడు రోజూ
మోపట్టగెళ్ళి అమ్ముకొస్తంది. రూపాయి
డబ్బులు తెస్తది..."

"మరి—రోజూ మోపు మోసుకెళ్ళేది
కదా యివాళ ఎందుకు ఎత్తుకోలేక
పోతూంది" ఒకావిడ అడిగింది.

"గుంటకి ఆశ లావు అయింది-
రూపాయి నాకిచ్చి మరో రూపాయెట్టి చిరు
తిళ్ళు కొనుక్కుతిండానికి యింత లావు
మోపు కట్టింది. ఎత్తుకోనేవే నంజాఅంటే
యినుకుంది కాదు ఎండ మాడిపోతంది
కాల్లు బొబ్బలెక్కాయి..యీడదాకా పడుతూ
లేస్తూ మోసుకొచ్చింది. కల్లు తిరుగు
తూండాయి, కాళ్ళ తేలిపోతండాయి అని
యీడ కూలబడింది. మోపు ఎత్తుకోలేక
పోతుంది, నాకీయే అమ్ముకొస్తా అంటే
ఒగ్గదు, దాని రూపాయి డబ్బులు నే తినే
స్తానని భయం దానికి..."

అంతా పూర్తిగా అర్థం అయింది.
ఆ తల్లిపై తప్పు పట్టేందుకు కనపడలేదు.
రూపాయ్ పెట్టి చిరుతిండి తినాలనే ఆపిల్ల
ఆశ అత్యాశ కాదు:... డబ్బు లేకుండా
కూర్చుండబెట్టి పోషించలేని తల్లి ఆశక్తత
అన్యాయం అనలేం!

అంతా కలిపి ఆ కూతురికి తల్లికి రాజీ
కుదిర్చి మోపులో సగం తల్లి మోసేట్లు,
రోజూ ఇచ్చే రూపాయి కాక మిగతాది
కూతురికే తల్లి వదిలేసేట్టు బోధ పరిచాం
అందరక కలసి. కూతురి మోపులో సగం
కట్టెలు తన మోపులో కట్టుకుంది తల్లి.
మిగతా సగం మోపు ఎత్తుకుని పిల్ల
బయలుదేరింది.

"వెధవలు. అలగా వెధవలు తల్లి
కూతురు చూడు రూపాయి డబ్బులకోసం
ఎలా కొట్టుకు చస్తున్నారో" అంది ఎదు
రింటావిడ. (ఆవిడ మొగుడికి వెయ్యి
రూపాయలు జీతం)

నిజమే, రెక్కలొచ్చిన పక్షులని పొడిచి
పొడిచి గూట్లోంచి తరిమే పక్షులకి పిల్ల పెద్ద
య్యాక దగ్గరకొస్తే కొమ్ములతో పొడిచే
పశువులకి వీళ్ళకి తేడా ఏముంది అన్పిం
చింది. అందరం లోపలికి వెళ్ళిపోయాం-

అంతలో కాన్వెంట్ బస్సు వచ్చి
ఆగింది. పిల్లలంతా బిలబిలలాడుతూ
దిగారు. మా రవి దిగి వచ్చాడు....
'అయ్యయ్యో... ఏమిటిరా ఆ మొహం,
అలా మాడిపోయిందేమిట్రా, ఈ చెమ
టలు ఏమిట్రా, ఏం స్కూళ్ళో సగం ఎండా
కాలం అయ్యేదాకా శలవలు యీయరు.
ఈ పిల్లలు యీ మండుటెండలో మసి
బొగ్గుల్లా తయారవుతున్నారు' అని విసు
క్కుంటూ గబగబ వాడ్ని యింట్లోకి తీసి
కెళ్ళాను. ఫాను వేసి కూర్చోపెట్టాను.
ఫ్రిజ్‌లోంచి చల్లనినీళ్ళు తీసిచ్చాను. వాడి
యూనిఫాం, బూట్లు విప్పి చన్నీళ్ళతో
మొహం వళ్ళు కడిగి బట్టలు మార్చి,
కడుపునిండా పెరుగు, అరటిపళ్ళు అవి

వేసి అన్నం పెట్టాను. వా డన్నం తింట
న్నంతసేపూ—వాడి వయసే వున్న
పిల్ల తన తిండికోసం ఎంత కష్టప
తూందో, ఎన్ని దెబ్బలుతింటో కళ్లముం
కదిలి, ఆ పిల్లమీద జాలి, ఎంత స
ర్ధించినా, ఆ తల్లిపట్ల విముఖత కల్గాం
మాతృత్వంలో మమతనికూడా మర
పోయిన ఆ తల్లిని క్షమించలేకపోయాను
తల్లి బిడ్డకోసం తన ప్రాణాలన్నా అర్పిం
తుంది అంటారే!—ఆమాట అబద్ధమా

* * *

మరో పదిహేనురోజులకి — మ
ధ్యాహ్నం పన్నెండున్నర అయింది.
యింకా యింటికి రాలేదని, బస్సు వస
దేమో అని చూస్తూ గుమ్మం ముం
నిలుచున్నాను. మార్నింగ్‌స్కూల్.
గంటలనించి పన్నెండువరకూ స్కూల
రోజా మా పాటికి వచ్చేది రవి యిం
రాలేదని ఆరాటంగా బస్సుకోసం ఎద
చూస్తూ వీధి వరండాలో తచ్చాడుతున్నా

రోడ్డుమీద కట్టెల మోపులు ఎత్తు
కొందరు వెడుతున్నారు. మా యి
ముందుకి వచ్చేసరికి వాళ్లు ఎండకి క
అలుపు తీర్చుకోడానికి యింటిముందు
పెద్ద చెట్టుకింద మోపులు దింపు
ఆయాసం తీర్చుకుంటున్నారు. ఇ
ముగ్గురు ఆడవాళ్లు సందేహిస్తూనే
తీసుకుని లోపలికి వచ్చి నన్ను చ
'కాసిని నీళ్ళు పొయ్యి తల్లీ నో
పోతూంది...ఎక్కడా వీటిసుక్క రాల
లేదు మైళ్లనించి' అన్నారు. 'నీళ్లేగా
భాగ్యం' అంటూ లోపలికి వెళ్లి చెంబ
తెచ్చియిచ్చాను. ఆ నీళ్లు తాగినవాళ్ల
ఆనాటి ఆ తల్లి వుంది. దాన్ని గుర్తు
'నీ కూతురేది, యివాళ రాలేదే?'
గాను. అది ఒక్కసారిగా గొల్లు
ఏడుపు లంకించుకుంది. 'ఇంకెక
కూతురో....నా కూతురు వచ్చేట్లో
పోయిందో .... నానే షంపేసుకున్నా
తల్లీ ....నా నోట్లో దుమ్ముకొట్టి
పోయిందో నా కూతురు.' ఆ తల్లి
గోడున బుర్ర కొట్టుకుంటూ ఏడ
ఆరంభించింది. తెల్లపోయాను. ఆ
చచ్చిపోయిందా! ఎలా చచ్చిపోయింది
జరిగింది! నా సందేహాలు ప్రశ్నలయ్యా

ఆ తల్లి ఏడుస్తూంటే ఆ మిగతావాళ్లు అసలు సంగతి చెప్పారు. ఆనాడు యింటికి వెళ్ళేసరికి కూతురు వళ్లెరుగకుండా పడిపోయింది. ఎండ దెబ్బకో, తల్లికొట్టిన దెబ్బలకో, తిండి లేకో ఏదయితేనేం వళ్లుతెలియని జ్వరంతో మూసిన కన్ను మరి తెరవలేదట! ఆ మర్నాడంతా వళ్లు తెలియని స్థితిలోనే వుందట. ఆస్పత్రికి మోసుకొచ్చారట. బలహీనంమీద వడదెబ్బ కొట్టిందన్నారట డాక్టర్లు. తెలివిరాకుండానే చచ్చిపోయింది మూడోరోజున.

"రూపాయిడబ్బులు తెచ్చేది తల్లీ రోజూ, నా నోటికాడ కూడు నేనే పడదోసుకున్నాను. రూపాయెట్టి సిరుతిండి కొనుక్కొనేలేదు. ఎల్లిపోయిందిరోయి నా కూతురు, నా కూతురో...." ఏడుస్తున్న ఆ తల్లిని మిగతావాళ్లు మందలిస్తూ, ఓదారుస్తూ తీసికెళ్ళిపోయారు బయటికి.

కూతురు చచ్చిపోయినందుకంటె ఆ కూతురు తెచ్చే రూపాయి పోయినందుకు ఎక్కువ ఏడుస్తున్నట్లుగా వుంది దాని ఏడుపు! ఇదేం తల్లి? చచ్చిపోయిన ఆ పిల్లమీద జాలి కలిగింది కాని, రోజూ చస్తూ బ్రతికే యీ తల్లిమీద నా కప్పుడు జాలి అనిపించలేదు!!

* * *

వంటిగంట అవుతున్నా బస్సుజాడ లేదు. బస్సు ఎందుకు రాలేదో అన్న ఆదుర్దా ఒకపక్క, పిల్లాడు ఎండలో ఆకలితో ఏమయ్యాడో అన్న ఆందోళనతో ఆరాటంగా యింట్లోకి బయటికి పదిసార్లు తిరుగుతూ ఆరాటపడ్డాను. ఏం చెయ్యను! టైము గడిచిపోతూంది. బస్సు పాడయిందా! కొంపదీసి ఎక్కడన్నా ఏక్సిడెంటు కాలేదు గదా! ఎవరినన్నా పంపుదాం అన్నా యింట్లో ఎవరూ లేరు! ఆయనకూడా టూర్‌లో వున్నారు. లేకపోతే కారు తీసికెళ్ళేవారు. ఏం చెయ్యడమో తెలీక కంగారుపడ్డాను. ఆందోళనకితోడు ఆకలి కరకరలాడిస్తూంది. ఉదయం ఎనిమిది గంటలకి తిన్న టిఫిను. రోజూ రవి యింటికి వచ్చాక పన్నెండున్నరకి వాడు నేను కలిసి తినడం అలవాటు. వంటిగంటన్నర అవుతున్నా బస్సుజాడ లేదు. ఇంట్లోకి బయటికి తిరిగి తిరిగి కాళ్లలో నీరసం వచ్చి కుర్చీలో కూలబడ్డాను. ఆకలి ఒకప్రక్క—పోనీ భోంచేసేద్దాం అంటే, అయ్యో పిల్లాడు యింకా తినలేదే అన్పించింది. వాడు ఆకలితో ఎండలో ఎక్కడ మాడుతున్నాడో అన్నం తినేయనా నేను అన్పించింది. ఏం చెయ్యాలో తోచక నిస్సహాయంగా మరోసారి వీధిలోకి వెళ్లాను. బస్సుజాడ లేదు. ఎన్నిగ్లాసుల నీళ్ళతో ఆకలిని చంపగలను! రెండుగంటలవుతూంది! వా డంటే ఉదయం పాలు త్రాగాడు, ఎగ్ తిన్నాడు, టిఫిను తిన్నాడు! మధ్యలో ఇంటర్వెల్లో తినడానికి శాండ్ విచెస్ యిచ్చాను. నేను ఉదయం ఎనిమిది గంటలకి తిన్న ఇడ్లెన్లు తప్ప ఏం తిన్నాను? స్కూల్లో ఏదన్నా ప్రోగ్రాం వుందేమో! ఏవేవో ఆలోచనలతో రెండుగంటలు కొట్టడం విని యింక ఆకలికి ఆగలేక వన్ను నేను సమర్ధించుకుంటూ కంచం ముందు కూర్చున్నాను. వాడు రాలేదన్న ఆరాటంలోనే ఏదో యింత తిన్నాననిపించుకుని లేచానో లేదో బస్సు వచ్చి ఆగింది. 'బస్సు త్రోవలో పాడయిందమ్మా' అంటూ వాడు వచ్చాడు. వాడి ఎర్రపడ్డ మొహం, ఆకలికి వాడిపోయిన వాడి మొహం చూస్తూంటే—అప్పటికి ఆకలి చల్లారిన నాకు—పసిపిల్లాడు తినకుండా నేను తినడం ఏదో తప్పుపని చేసినట్లనిపించింది. 'అమ్మా, నీ వన్నం తినేశావా అప్పుడే' అని రవి అడిగేసరికి గిల్టీగా ఫీలయ్యాను. ఆ క్షణంలో అప్రయత్నంగా ఆ కట్టెలమ్మి మొహం కన్పించింది. ఎండలో చెమటలు కారుతూ, చెప్పులయినా లేకుండా మండుటెండలో మైళ్ళకి మైళ్ళు నడిచి కట్టెలమ్ముకుని పిల్లలకి గంజినీళ్లు పోసే ఆ అమ్మకంటె నేనెందులో ఎక్కువ అన్పించింది. ఇంటిపట్టున నీడలో సుఖంగా కూర్చున్న నేను ఆకలికి ఒంటిగంటకంటె ఎక్కువ ఆగలేక పిల్లాడికి పెట్టకుండానే నా కడుపు నింపుకున్న నేను మాతృత్వంగురించి, మమతలు, అనుబంధాలు గురించి మాట్లాడడంకన్న హాస్యాస్పదం ఏముంటుంది అనిపించింది.

అన్నీ సవ్యంగా వున్నంతసేపే ఆప్యాయతలు, అనుబంధాలు అన్న నిజం గుర్తించలేని నాకు ఆ తల్లిముందు నిలబడే అర్హతవుందా అన్పించింది! ★★